జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 19 | అక్టోబర్ | 2025 • పేజీలు : 5

## నగరం పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలి

- **మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో నగర పరిశుభ్రతను కాపాడుతూ ప్రజలలో శుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు పలు చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో నగరం లోని ప్రధాన రహదారులు,మార్కెట్ ప్రాంతాలు, వాణిజ్య కేంద్రాలు, కాల నీలు, పార్కులు, విద్యాసంస్థలు, ప్రజలు రద్దీగా ఉండే

మిగతా 2 లో...





# రోగుల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **ఖమ్మం వైద్య కళాశాలలో నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక వైద్య వృత్తి పవిత్రమైనదని, రోగుల పట్ల సేవా భావాన్నివైద్యులు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో శనివారం నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య కళాశాలలో సీటు సాధించిన విద్యార్థులకు,తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. 3 సంవత్సరాల క్రితం వైద్య కళాశాలను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ప్రజలు వైద్యుల పట్ల అపార నమ్మకంతో తమ రోగాలకు చికిత్స చేయించుకునేందుకు వస్తారని,ప్రతి ఒక్కరూ వైద్యులను దైవ స్వరూపంగా చూస్తారని కలెక్టర్ తెలిపారు. ఇటీవల కాలంలో తమ కుటుంబంలోని ఒక సభ్యులకు కీలకమైన సర్జరీ నిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా జరిగిందని, వైద్యులు లేకుండా మనకు ప్రియమైన వారి ప్రాణాలు కాపాడటం కష్టం అవుతుందని అన్నారు.వైద్య వృత్తి ఎన్నుకున్న విద్యార్థులు అకాడమిక్స్ లో పట్టు సాధించడంతో పాటు మానవ శ్రేయస్సు కోసం ప్రయత్నించాలని, మన దగ్గర వచ్చే రోగులకు పేద, ధనిక భేదం లేకుండా వారికి చికిత్స అందించాలని అన్నారు.కోయంబత్తూర్ కు చెందిన అరవింద్ అనే ఆప్తమాలజిస్ట్ తన కెరీయర్ లో వేల మందికి చికిత్స అందించి కంటి చూపు కాపాడారని,అదే విధంగా ఇక్కడ ఉన్న వైద్యులు కూడా సేవా భావంతో ఉండాలని అన్నారు.వైద్య కోర్సులో ప్రాక్టికల్ పరిజ్ఞానం కోసం క్షేత్రస్థాయిలో పి.హెచ్.సి. లలో పని చేస్తున్నప్పుడు మన దగ్గరికి రోగులు వస్తున్నారని దృక్పథంతో పని చేయాలని అన్నారు. విద్యార్థులు రీసెర్చ్ పై దృష్టి సారించాలని, ఫీల్డ్ విజిట్ లో మనకు స్థానికంగా అధికంగా కనిపించే వ్యాధులు, దానికి గల కారణాలను పరిశీలించి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆలోచనలు సైతం చేయాలని కలెక్టర్ సూచించారు.అతుల్ ఘవాండే అనే రచయిత రాసిన చెక్ లిస్ట్ మేనిఫెస్టో అనే పుస్తకం విద్యార్థులు చదవాలని,ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్న ఒత్తిడిని తట్టుకుంటూ మన విధులను

మిగతా 2 లో...



# బీసీ బంద్ సక్సెస్



- **కేంద్రం మెడలు వంచుతాం.. బీసీలకు 42% ఇవ్వాల్సిందే మంత్రి తుమ్మల.**
- **కథ ఆరంభం మాత్రమే.. భవిష్యత్తులో బిజెపినీ వేలివేయాల్సిందే.**

**సత్తుపల్లి, అక్టోబర్18, (ప్రజాజ్యోతి):** సిడబ్ల్యుసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని ఉద్దేశంతో అఖిలపక్షాల ఆధ్వర్యంలో శనివారం బంద్ నిర్వహించారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి బస్సులను బయటికి రానివ్వకుండా, అఖిలపక్ష పార్టీలు అడ్డుకున్నారు. పట్టణం మొత్తం పెట్రోల్ బంకులు, షాపుల, ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో సంపూర్ణంగా బీసీలకు మద్దతును అందించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ భారీ వాహనాల ర్యాలీతో బందుకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ కచ్చితంగా కల్పించాలని, కేంద్రం మెడలు వంచి రిజర్వేషన్ అమలు చేస్తామని, అన్ని పార్టీలు ఏకమై బిజెపిని ఒంటరిదాన్ని చేస్తున్నారంటే భవిష్యత్తులో ఆ పార్టీని వెలివేసే పరిస్థితి వస్తుందని మంత్రి తుమ్మల అన్నారు. కద ఆరంభం మాత్రమే, భవిష్యత్తులో బిజెపి చాలా చూడవలసి వస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో పాస్ చేసి,బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా చిత్తశుద్ధి లేకుండా ఉందని అన్నారు. మేము ఎప్పుడు బీసీలకు అండగా ఉంటామని అన్నారు. తెల్లవారుజాము నుండే అఖిలపక్ష నాయకులు బంద్ విజయం చేశారని, ప్రతి ఒక్కరూ బీసీ సంఘానికి మద్దతుగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ కచ్చితంగా బీసీల రిజర్వేషన్ అమలు చేసేంతవరకు పోరాటం గట్టిగా చేస్తామని, బీసీ సంఘానికి మద్దతుగా అఖిలపక్ష నాయకులు, మంత్రులు మద్దతు ఇవ్వటం అభినందనీయమని, భవిష్యత్తులో ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేసి మాకు రావలసిన పార్టీ 42% ను కచ్చితంగా సాధించుకుంటామని తెలియజేశారు. మాకు అన్ని విధాల అండదండలుగా ఉన్న అఖిలపక్ష నాయకులకు అఖిలపక్ష నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నగరం పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలి



(మొదటి పేజీ తరువాయి... )

ప్రాంతాల్లో డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయడం జరుగుతోంది.ఖమ్మం నగరంలో డస్ట్ బిన్స్ రెడ్ కలర్, బ్లూ కలర్ తో డస్ట్ బిన్ లను అమర్చే పనులు మున్సిపల్ సిబ్బంది ద్వారా పూర్తయ్యాయి. ఈ డస్ట్ బిన్స్ ద్వారా తడి వ్యర్థాలు మరియు పొడి వ్యర్థాలను వేరు చేయడం సులభమవుతుంది.ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే క్రమంలో ఈ విభజన విధానాన్ని పాటించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.నగరంలో ప్రతీ సర్కిల్ పరిధిలో ఇలాంటి డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసే కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది.దీని ద్వారా నగరంలో ఎక్కడా చెత్త చెల్లాచెదురుగా లేకుండా పరిశుభ్రతను కాపాడడమే లక్ష్యంగా మున్సిపల్ శాఖ ముందుకు సాగుతోంది. ప్రజలు కూడా మున్సిపల్ సంస్థతో కలసి శుభ్రతలో భాగస్వాములై క్లీన్ ఖమ్మం గ్రీన్ ఖమ్మం లక్ష్య సాధనలో భాగమవ్వాలని మున్సిపల్ అధికారులు కోరుతున్నారు.

# రోగుల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి... )

సమర్థవంతంగా నిర్వహించేందుకు చెక్ లిస్ట్ ఎలా తయారు చేసుకోవాలి వంటి అంశాలు క్షుణ్ణంగా ఆ పుస్తకంలో పొందుపర్చారని అన్నారు.ప్రజలకు మన పట్ల ఉన్న నమ్మకాన్ని ఎప్పుడూ నిలబెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైద్యులు నైతిక విలువలను తప్పనిసరిగా పాటించాలని, రోగులు మనతో చెప్పే అంశాలను అనవసరంగా ఇతరులకు తెలియజేయరాదని అన్నారు. మనం చేస్తున్న వృత్తి పట్ల మనకు సంపూర్ణ పట్టు సాధిస్తే మనకు వృత్తి పట్ల అభిరుచి పెరుగుతుందని అన్నారు. వైద్యులు ఎప్పటి కప్పుడు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. 5 సంవత్సరాల ఎంబిబిఎస్ కోర్సు సమయంలో చదువు పట్ల శ్రద్ధ పెట్టాలని, తల్లిదండ్రుల ఆశలను పిల్లలు నెరవేర్చాలని, ప్రతి ఒక్కరూ మంచి వైద్యులుగా ఎదిగి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు.రాబోయే సోమవారం వెలుగులు నింపే దీపావళి పండుగను మనం జరుపు కుంటామని, అనారోగ్యం అనే చీకటితో నిండిన మనిషి జీవితంలో దీపావళి పండుగ లాగా వైద్యులు కూడా వెలుగులు నింపుతారని కలెక్టర్ పేర్కొన్నారు. వైద్యులు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ పెట్టాలని, ఒత్తిడి తగ్గించుకోవాలని అన్నారు.కార్యక్రమంలో విద్యార్థులకు కలెక్టర్ వైట్ కోట్లు అందజేశారు.విద్యార్థులచే వైద్య వృత్తి నిబద్ధతతో నిర్వర్తిస్తామని ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.శంకర్,జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.నరేందర్,డా.రాజేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ లు డా. సరిత, డా.సృజన, డా.వేణు, డా. కిరణ్ కుమార్, డా.రాంప్రసాద్, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు,అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# మీనవోలు ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో సంపూర్ణ బీసీ బందు




**ఎ ర్రుపాలెం, ప్రజాజ్యోతి:** ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో బందు నిర్వహించారు ప్రజలు స్వచ్ఛందంగా బందులో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఐక్య సంఘం అధ్యక్షులు షేక్ భాసిత్ అల్లి మండల కార్యదర్శి షేక్ మొహమ్మద్ రఫీ కమిటీ సభ్యులు షేక్ బాజీ షేక్ ఇస్మాయిల్, షేక్ కుర్షిద్,షేక్ ఉద్దండు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ శతఉత్సవాలను జయప్రదం చేయండి : దండి సురేష్



**కారేపల్లి, అక్టోబర్ 18, ప్రజా జ్యోతి:** డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. శనివారం కారేపల్లి క్రాస్ రోడ్ లో పుచ్చకాయల శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన కారేపల్లి, కామేపల్లి మండలాల సంయుక్త కౌన్సిల్ సభ్యుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత దేశములో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక జాతీయ రాజకీయ పార్టీ సిపిఐ మాత్రమేనని 1925 డిసెంబర్ 26న మొట్టమొదటిగా పార్టీ ఏర్పడినప్పుడు అనేక నిర్బంధాలను ఎదుర్కొందని నిషేధానికి గురైనప్పటికీ ఆనాడు సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమం లో పాల్గొని మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిందని, స్వాతంత్ర అనంతరం కార్మికుల హక్కులు రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువకులు,విద్యార్థుల సమస్యల పరిష్కారం కొరకు సమరశీల పోరాటాలు నడిపిందని తెలిపారు. బ్యాంకుల జాతీయకరణ, పోడు భూముల పట్టాలు, సమాచార హక్కు చట్టం లాంటి అనేక ప్రజా ఉపయోగ చట్టాలు సిపిఐ పోరాటాల ద్వారా వచ్చినవేనని అన్నారు. పార్టీ ఉత్సవాలను ఇంటింటా ప్రచారం చేస్తూ నిధులు సమీకరణ చేయాలని కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ అన్ని వర్గాలకు అజాతశత్రువు అని మన పార్టీ ఎప్పుడు కావాలని వ్యాపార వర్గాన్ని, ఉద్యోగ వర్గాన్ని, రైతాంగాని కార్మికులకు ఇబ్బందులు పెట్టలేదని మనం ఎవరు దగ్గరకు పోయినా మన పార్టీకి ఉదారంగా నిధులు ఇస్తారని గ్రామ శాఖలు కమిటీలుగా ఏర్పడి నిధి వసూళ్లకు ప్రణాళిక వేసుకొని విజయవంతం చేయాలని కోరారు. కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు నుండి అనేక నిర్బంధాలకు గురైన అనేక మంది జైలు జీవితం గడిపారు. పేద ప్రజల అభ్యున్నత కోసం తమ ఆస్తులను త్యాగాలు చేశారని భవిష్యత్తు కమ్యూనిస్టుల దేనని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఏపూరి లతా దేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, కారేపల్లి కామేపల్లి మండలాల కార్యదర్శులు పాపిని సత్యనారాయణ, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉంగరాల సుధాకర్, పుచ్చకాయల వెంకటకృష్ణ,తాతా వెంకటేశ్వర్లు, బానోతు దల్ సింగ్, జనం శెట్టి భూషయ్య, నామ అప్పారావు, పాటి అంతరామయ్య,పురం వెంకట్, వెంకటరెడ్డి, బండి శ్రీను, బాబు సింగ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ కు సంపూర్ణ మద్దతు...

- ఎదులాపురం మున్సిపాలిటీ బంద్ లో పాల్గొన్న మద్దుల పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు..



**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి :** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ నందు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో తెలంగాణ బంద్ నిర్వహించారు.ఈ బంద్ లో మద్దులపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ బైరు హరినాథ్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అనే అంశానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్ళు కూడా బందులో పాల్గొంటున్నారని విమర్శించారు. బిజెపి ఎన్ని మాటలు చెప్పినా బీసీల హృదయాల్లో చోటు సంపాదించుకోలేదన్నారు..బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లును బిజెపి అడ్డుకుంటుందని,పార్లమెంట్ లో బిల్లు పెట్టకుండా ఆ పార్టీ జాప్యం చేస్తుందని ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం చట్టాన్ని చేసి కేంద్రానికి పంపితే పార్లమెంట్ లో బిల్లు చేయకుండా బిజెపి వ్యవహరించిన తీరుతో రిజర్వేషన్ల అమలులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకుంటుందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వానికి,పార్టీకి చిత్తశుద్ధి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రక్షించుకోవడం కోసం తెలంగాణ రాష్ట్ర బంద్

- ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బందు విజయవంతం
- బీసీ జేఏసీ కన్వీనర్స్ పిండిప్రోలు రామమూర్తి మోడీ పల్లి కృష్ణమాచారి బత్తిని మధు గౌడ్






**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ కొంతమంది కోర్టుకు వెళ్లడంతో రిజర్వేషన్లు ఆగే పరిస్థితి వచ్చింది రిజర్వేషన్ పరిరక్షించుకోవడం కోసం రాష్ట్ర వ్యాప్త బంధు బీసీ జేఏసీ చైర్మన్లు ఆర్ కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా బందు ప్రకటించి శనివారం ఖమ్మం జిల్లాలో మా ఆధ్వర్యంలో బంధు విజయవంతమైంది బీసీలకు బిచ్చం కాదు మేమంతోమా వాటా అంతా జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తా అని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మా వాటా మాకు కావాలని కొట్లాడుతున్నావ్ స్థానిక సంస్థలతో పాటు చట్టసభల్లో విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో కూడా మా వాటా మాకు రావాలి. ఇప్పటికైనా అన్ని పార్టీలు సహకరించాలి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ప్రధాని నరేంద్ర మోడీ దగ్గరికి తీసుకువెళ్లాలి.కేంద్ర ప్రభుత్వం కూడా పార్లమెంట్లో బిల్లు పెట్టి నైన్త్ షెడ్యూల్లో చట్టం చేయాలని అప్పుడే మాకు న్యాయం జరుగుతుందని అన్ని పార్టీలు బంద్ ప్రకటించినందుకు చాలా సంతోషం చిత్తశుద్ధి చూపించుకోవాల్సిన అవసరం ఉంది బీసీలపై కపట ప్రేమ కాదు నిజమైన ప్రేమ ఉంటే కాంగ్రెస్ పార్టీ మరి రాహుల్ గాంధీ పార్లమెంట్లో లేవనెత్తాలా ప్రతిపక్షంలో ఉన్నారు అలాగే బీజేపీ పార్టీ కూడా పార్లమెంట్లో బిల్లు చేసి 70 ఏళ్ల అయినా బీసీలకు న్యాయం జరగడం లేదు.రాజకీయంగా పదవులు మాకొద్దా మేమెంతో మాకు అంతా సర్పంచ్ కాంచి ఎంపీ ఎమ్మెల్యే వరకు మా రిజర్వేషన్లు మాకు కావాలని దీని జిల్లా వ్యాప్తంగా రాబోయే రోజుల్లో ఉధృతం చేస్తాం అన్ని పార్టీలకు మా విన్నపం వాళ్ల మీద వీళ్లు వీళ్ళ మీద వాళ్ళు చెప్పడం కాదు చిత్తశుద్ధి చూపియ్యాలి తప్పకుండా పార్లమెంట్లో బిల్లు పెట్టించి మాకు న్యాయం జరిగే వరకు అన్ని పార్టీలు ఉద్యమించాలి బందుకు సహకరించిన అన్ని పార్టీలకు మరియు బీసీ సంఘాలు కుల సంఘాలకు ఇందు సహకరించిన వ్యాపారస్తులకు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఈ బందులో పాల్గొన్నవారు డాక్టర్ కె వి కృష్ణారావు, నాగ రామాచారి యామ రవికుమార్ లింగనబోయిన పుల్లారావు, మోత్కూరు వెంకటేశ్వర చారి పోతగాని రమణ కుమార్ చెన్నోజు పుల్లయ్య మొరం పాపారావు నాగరాజు యాదవ్ పద్మాచారి గునిగంటి వీరన్న దుంపటి సందీప్ మసనం శివరామకృష్ణ, జక్కుల ప్రకాష్ పడిశనబోయిన రమేష్ రాపోలు రాంబాబు గద్దె వెంకటరామయ్య, అనుముల సోమయ్య కేతనబోయిన నాగేశ్వరరావు, అమృతం మల్లికార్జున్, మసనం శివ నాగేశ్వరరావు, కూరపాటి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల క్రీడా పోటీల్లో సత్తా చాటిన యూనివర్సల్ విద్యాలయం..







**తల్లాడ, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి న్యూస్):** గత మూడు రోజుల నుండి డాన్ బాస్కో పాఠశాలలో జరిగిన మండల స్థాయి క్రీడా పోటీలో అత్యధిక పథకాలతో మండల ఛాంపియన్ గా యూనివర్సల్ విద్యాలయం నిలిచినది. బాలుర విభాగంలోని సీనియర్ బాయ్స్ ఖో –ఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలో మొదటి బహుమతిలు, సీనియర్ బాలికల విభాగంలో ఖో –ఖో లో ఫస్ట్ స్థానంలో నిలిచి, కబడ్డీ, వాలీబాల్ లో రన్నర్ గా నిలిచారు.జూనియర్ బాయ్స్ ఖో –ఖో రన్నర్స్. జూనియర్స్ గర్ల్స్ ఖో –ఖో మొదటి బహుమతి, వాలీబాల్, కబడ్డీ రెండవ బహుమతులను సాధించారు. అలాగే అథ్లెటిక్స్ విభాగంలో సీనియర్ 800 మీటర్స్,షాటపుట్, లాంగ్ జంప్ లో పి సాయిచరణ్ కి రెండోబహుమతి లభించింది. సీనియర్ గర్ల్స్ లాంగ్ జంప్, 100 మీటర్స్ యన్. భార్గవి రెండోబహుమతి, సీనియర్ షాట్పుట్ నందు వి. నందిని రెండవ బహుమతి, జూనియర్ గర్ల్స్ లాంగ్ జంప్ నందు బి. వేదవతి రెండవ బహుమతి, షార్ట్ పుట్ నందు ఎస్.కె ఆఫ్రిన్ రెండో బహుమతి సాధించింది. విజయం సాధిచిన విద్యార్థులను పి ఇ టి నాగేశ్వర్ రావు, టీం మేనేజర్ మోహన్, కరెస్పాండంట్ ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా, ఉపాధ్యాయులు అభినందించారు.

## రాయితీపై వ్యవసాయ పనిముట్లు దరఖాస్తుల స్వీకరణ..

- **తల్లాడ వ్యవసాయ అధికారి తాజుద్దీన్..**



**తల్లాడ, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని రైతులందరిక వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద తల్లాడ మండలంకు గాను చేతి పంపులు, బ్యాటరీ మ్యానువల్ పంపులు,పవర్ స్ప్రేయర్స్, తైవాన్ పంపులు, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, పవర్ వీడర్, గడ్డి కట్టలు కట్టె యంత్రం రాయితీపై కేటాయించడం జరుగుతుందని తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ విలేకరులకు తెలిపారు. ఈనెల 24వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుందనీ వెల్లడించారు. తల్లాడ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో (రైతు వేదిక తల్లాడ)అప్లికేషన్లు తీసుకోవడం జరుగుతుందన్నారు. చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ, మహిళ రైతులకు 50 శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు(5ఎకరాలు పైన ఉన్న రైతులు) 40 శాతం సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్కు, రైతు ఫోటోలు గ్రామాల్లోని ఏఈఓ లకు అందించాలని సూచించారు.

# అప్పాయిగూడెం జిపి బవన శంకుస్థాపన

- **ప్రజాపాలనలో అందరికీ సమ న్యాయం.**
- **వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్**



**కారేపల్లి, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలోనే సామాజిక న్యాయం జరుగుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ అన్నారు. శనివారం సింగరేణి మండలం అప్పాయిగూడెంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ. 20లక్షలతో నిర్మించనున్న పంచాయతీ కార్యాలయ భవనం నకు వైరా ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో బిల్లు ప్రవేశ పెట్టారన్నారు. దానిని ఆమోదించకుండా బిజెపి ప్రభుత్వ ద్వంద వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో పేదల అభివృద్ధి లక్ష్యంగా పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల సాకారం అవుతుందని, విడతల వారిగా పేదలందరికీ ఇండ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందన్నారు. ఖరీఫ్ లో రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. దానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.

- **స్థల దాతకు సన్మానం**

అప్పాయిగూడెం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలం దానం చేసిన దాతలను వైరా ఎమ్మెల్యే సన్మానించారు. పంచాయతీకి మూడు గుంటల స్థలాన్ని ఇచ్చిన దాత రమేష్ చంద్రగుప్తను వైరా ఎమ్మెల్యే శాలవతో సన్మానించారు. దాత దాతృత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.శ్రీనివాసరావు, తహసిల్దార్ అనంతుల రమేష్, ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, పంచాయతీ రాజ్ డిఈ కరుణాకర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ రాజశేఖర్, ఐటీడీఏ, ఏఈ టీ. మహేందర్, కాంగ్రెస్ నాయకులు సింగరేణి మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, పగడాల మంజుల,బానోత్ రామ్మూర్తి, బానోత్ దేవ్లా నాయక్, ఇమ్మడి తిరుపతిరావు అడ్డగోడ ఐలయ్య, మేదరి వీరప్రతాప్, ధారావత్ వినోద్, గుగులోత్ బీముడు, బానోత్ హీరోలాల్, హానీఫ్ పాల్గొన్నారు.

## వలస గొర్ల కాపరి పై వ్యక్తి దాడి

- **దెబ్బలకు తట్టుకోలేక స్పృహ కోల్పోయిన గొర్ల కాపరి**
- **దాడి చేసిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలి**



**ముదిగొండ, అక్టోబర్18 ( ప్రజా జ్యోతి):** ముదిగొండ మండలం పమ్మి గ్రామంలో అతి బాధాకరమైన సంఘటన జరిగింది. మిర్యాలగూడ వడ్లగూడ గ్రామానికి చెందిన బతుకుతెరువు కోసం మేకలను కాసుకుంటూ జీవనం సాగిస్తున్న వలస గొర్ల కాపరిని ముదిగొండ మండలం పమ్మి గ్రామపంచాయతీ కి చెందిన వ్యక్తి తన పొలంలో మేకలు పడ్డాయని గొర్ల కాపరిని చితకబాదిన సంఘటన గ్రామంలో కలకలం సృష్టించింది. అన్యం పుణ్యం ఎరగని గొర్ల కాపరపై వ్యక్తి దాడి చేయడం ఆయన అహంకారానికి నిదర్శనం అని గ్రామస్తులు అంటున్నారు. గొర్ల కాపరి పై దాడి చేసిన వ్యక్తి కోపంతో రగిలిపోతూ విచక్షణ రహితంగా గాయపరిచిన సంఘటన మమ్మల్ని ఎంతగానో బాధించిందని గ్రామస్తులు చెప్తున్నారు. ఇలాంటి ఘటన ఇంకెక్కడ జరగకూడదని దాడి చేసిన వ్యక్తిపై పోలీస్ శాఖ వారు కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని పమ్మి గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేసి దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం అప్రజాస్వామికం

- **పోలీసుల సమక్షంలో దాడి జరగడం శోచనీయం**
- **రౌడీ మూకలపై తక్షణ చర్య తీసుకోవాలి**
- **మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక సత్తుపల్లిలో బీసీ బంద్ సందర్భంగా బిజెపి కార్యకర్తలు శాంతంగా కూర్చుని ప్రజల సహకారంతో ర్యాలీని నిర వ్హిస్తుండ గా, అ క స్మాత్తుగా కాంగ్రెస్ గుండాలు దాడికి దిగడం అప్రజాస్వామికం.ఇది శాంతి,భద్రతకు సవాల్" అని ఖమ్మం బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు.శనివారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సత్తుపల్లిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు,మండలాధ్యక్షులు,కార్యకర్తలపై దాడికి పాల్పడిన వర్గాల్లో గాదె చెన్నారావు, ఎస్.కే. ఖలీల్, అరవపల్లి సందీప్ గౌడ్, మహమ్మద్ కమల్ పాషా, తమ్మిశెట్టి గణేష్,తోట రాజేష్ సుమారు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.కాలితో కొట్టి, కూర్చొని గుద్దుతూ,తీవ్రంగా గాయపరిచినట్లు తెలిపారు.రెండోసారి ఇలాంటి దాడి చోటు చేసుకోవడం భయానక పరిస్థితిని సృష్టించిందని, స్థానిక శాంతిని కాపాడటం అత్యవసరమని నెల్లూరి కోటేశ్వరరావు తెలిపారు.సత్తుపల్లిలో బిజెపి అభివృద్ధిని చూసి అసహనం వ్యక్తం చేసిన కాంగ్రెస్ గుండాలు ఈ దాడికి దిగడం స్పష్టంగా కనిపిస్తోంది.కుల,మత తేడాలను ప్రేరేపిస్తూ భయానక వాతావరణాన్ని సృష్టించడం అన్యాయమని, ఇది తక్షణమే ఆపకపోతే బిజెపి కూడా చర్యలకు దిగనివ్వాల్సి వస్తుంది" అని హెచ్చరించారు.సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి కూడా ఈ ఘటనపై స్పందిస్తూ, రౌడీ మూకలపై తక్షణ పోలీస్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అలాగే, పట్టణంలో శాంతి భద్రతను కాపాడటం అత్యవసరమని,భవిష్యత్తులో ఇలాంటి హింసాత్మక సంఘటనలు మళ్ళీ జరగకుండా ప్రభుత్వ చర్యలు ఉండాల్సిన అవసరాన్ని స్పష్టంగా చెప్పారు. ఈ విధంగా కొనసాగితే, ఖమ్మం జిల్లా కురుక్షేత్రం కావడం వలన పరిస్థితి రణరంగంగా మారుతుంది.ప్రభుత్వ సమర్థమైన, తక్షణ చర్యల ద్వారా మాత్రమే భవిష్యత్తులో శాంతిని కాపాడవచ్చు అని పేర్కొన్నారు.మీడియా సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, ప్రవీణ్ కుమార్,జ్వాలా నరసింహారావు, మందడపు సుబ్బారావు, ఏలూరి నాగేశ్వరరావు, నెల్లూరు బెనర్జీ, రుద్రగాని మాధవ్ ,బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండలో సీపీఎం నిరసన

- బీసీ లను మోసం చేసిన మోడీ



**వేంసూరు, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)న్యూస్:** శనివారం బీసీ రిజర్వేషన్ బంద్ లో భాగంగా మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల చౌరస్తాలో మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రధాన రహదారిపై సీపీఎం నేతలు నిరసన వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. బీసీ రిజర్వేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీఓ 9 ను యధాతథంగా అమలు చేయడానికి కేంద్రంలోని మోడీ సర్కారు అడ్డుకుంటుందని నేతలు విమర్శించారు. బీసీ ల మీద మోడీ బీజేపీ సర్కారు కు ప్రేమ ఉంటే ఆర్డినెన్స్ తెచ్చి అయినా అమలు చేసేదని అన్నారు.ప్రజలను మోసం చేయడం కోసం బంద్ లో బీజేపీ పాల్గొని తన కపట నీతిని వెళ్లగక్కిందని ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో: సీపీఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగారావు, మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు,మల్లూరు చంద్రశేఖర్, మోరంపూడి వెంకటేశ్వరరావు,డంకర శ్రీను, అర్వపల్లి వెంకటేశ్వరరావు, బొందల యాకోబు, కావూరి భగత్ సింగ్, ఎలిగినేని రాంబాబు లు పాల్గొన్నారు.

# చింతకాని మండలంలో రోడ్ల హ్యామ్ పద్ధతిలో అభివృద్ధికి నూతన ఊపిరి

**చింతకాని, ప్రజాజ్యోతి** చింతకాని మండల పరిధిలోని నాలుగు ప్రధాన రహదారులను పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో హ్యామ్ పద్ధతిలో అభివృద్ధి చేయుటకు జగన్నాధపురం నుండి చింతకాని వరకు 5.5 మీటర్ల వెడల్పుతో పందిళ్ళపల్లి నుండి చింతకాని వయా అనంతసాగర్ నాగలవంచ నుండి రేపల్లెవాడ వయా రెడ్డి చెరువు నేరేడ నుండి నాగిలిగొండ వయా కోమట్లగూడెం వరకు ఎంపిక చేసారు. ఈ రహదారులను హ్యామ్ పద్ధతిలో అభివృద్ధి చేయుటకు ఎంపిక చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కి చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ రహదారుల అభివృద్ధి ద్వారా మండల ప్రజలకు సులభమైన రవాణా సౌకర్యం, గ్రామాల మధ్య సాఫీగా అనుసంధానం ఏర్పడి, వ్యవసాయ మరియు వ్యాపార వాణిజ్య రంగాల అభివృద్ధికి దారితీస్తుందని చింతకాని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని బంద్ విజయవంతం

- బిజెపి పై కదం తొక్కిన అఖిలపక్షం నాయకులు, కార్యకర్తలు.



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 18, ప్రజా జ్యోతి :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రాస్తారోకో. బంద్ లో భాగంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తిమ్మిడి హనుమంతరావు అధ్యక్షతన జరిగిన బంద్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, కాంగ్రెస్, సిపిఎం, బిఆర్ఎస్, తెలుగు దేశం. బీఎస్పీ.పార్టీల. బీసీ సంఘాల ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం. బచ్చోడు. బీరోలు. పిండిప్రోలు గ్రామంలోని ప్రవేట్ స్కూల్ .ప్రభుత్వ పాఠశాలలు, బ్యాంకులను బంద్ చేపించి భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ .అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మాజీ జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మి డి హనుమంత రావు.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను. టిఆర్ఎస్ మండల నాయకులు గంట కృష్ణ. న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్. జర్నలిస్టుల సంఘం జిల్లా నాయకులు పప్పుల శ్రీనివాసరావు, బీసీ సంఘాల మండల అధ్యక్షుడు మేకల సైదులు. ఎన్నబోయిన రమేష్ లు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వమే అమలు చేయాలని దీంట్లో నిర్లక్ష్యం బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉందని అన్నారు, ప్రజలను అయోమయానికి గురి చేయడానికి నేటి బంద్ లో బిజెపి పాల్గొనడం కూడా విడ్డూరంగా ఉందని అన్నారు, ఇప్పటికైనా తెలంగాణలోని ఇద్దరు కేంద్ర మంత్రులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీలు కేంద్రంతో మాట్లాడి బీసీ రిజర్వేషన్లు సాధించాలని ఆయన వారిని డిమాండ్ చేశారు, లేకపోతే భవిష్యత్తులో జరిగే బీసీలకు 42 రిజర్వేషన్ల కోసం ఉద్యమాలను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఉద్యమాలన్ని చేపడతామని హెచ్చరించారు , ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్. కొలిచెలం స్వామి. ఉన్నం రాజశేఖర్. యూత్ కాంగ్రెస్ మండల నాయకులు నల్లమల్ల నిరన్ కుమార్. బీసీ సంఘం మండల అధ్యక్షులు మేకల సైదులు. తురక దినేష్. తురక వేణు, రేఖ రామారావు, నెర్సుల వెంకటేశ్వర్లు. కొప్పుల వెంకట్రావు. ఆలేటి రంగయ్య. గుగ్గిళ్ళ అశోక్. సర్దార్. పోలే పొంగు వెంకటేశ్వర్లు. మట్టే నాగేశ్వరరావు. మైనార్టీ సంఘం నాయకులు షేక్ ఇమామ్. ఎస్ డి ఇమామ్. గోళ్ళ లింగయ్య. తాటికొండ కిరణ్. కొమ్ము వీరబాబు. పరికపల్లి శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి..

- కల్లూరు రాస్తారోకో ధర్నా లో పాల్గొన్న కాంగ్రెస్ సిపిఐ సిపిఎం శ్రేణులు



**కల్లూరు, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి :** కల్లూరు పట్టణంలో జాతీయ రహదారిపై శనివారం సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు బీసీల 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంఘ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు మేమెంతో మాకంతా అంటూ బీసీ సంఘ నాయకులు బిజెపి పై వ్యతిరేకంగా నినాదాలతో బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో జాప్యం వహిస్తుందని కేంద్రం తీరును నిరసిస్తూ రాస్తారోకో లో నిరసన తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలంటూ కల్లూరులో బీసీలు చేపట్టిన బంధు కార్యక్రమానికి మద్దతుగా కల్లూరు పట్టణంలో దుకాణాలు ప్రవేటు ప్రభుత్వ పాఠశాలలు బ్యాంకుల బంద్ చేయించడంలో సిపిఎం మరియు సిపిఐ పార్టీలో రాస్తారోకో పాల్గొని పాల్గొని బందు విజయవంతం చేశాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్ చౌదరి, దారా రంగ, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, తన్నీరు కృష్ణార్జున రావు, మట్ట రామకృష్ణ, బానోత్ శివ నాయక్, తక్కెలపాటి దుర్గాప్రసాద్, నోటి కృష్ణారెడ్డి, ముక్కారపు విజయ రావు, బైర్ల కాంతారావు, ఉబ్బన రాంబాబు, జంగం నరసింహారావు, దామల సురేషు, బీసీ నాయకులు బొడ్డు కృష్ణ, పెద్ద బోయిన రామ నరసింహారావు, పెద్ద బోయిన శ్రీనివాస రావు, బయ్యారపు నరేంద్ర, గుండ్ల రవీంద్ర, మారేశ్వరరావు, రామకృష్ణ, షేర్ యాకుబ్ అలీ, తురాబ్ ఆలీ, ఉస్మాన్, బాజీ, బొల్లం ఉపేందర్ బొడ్డు తిరుపతిరావు, ఎనుముల రాము, పసుపులేటి శ్రీనివాస్ రావు, కంభంపాటి పుల్లాచారి, తోట సుబ్బారావు, కుంచాల గురవయ్య, వీరయ్య, బాల నాగేశ్వరరావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, అని కంచ పోగు ఉపేంద్ర, కొత్తపల్లి వీరేంద్ర, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులను పట్టించుకోని ప్రభుత్వాలు

- డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్..



**తల్లాడ, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులను పట్టించుకోవడంలేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ విమర్శించారు. శనివారం తల్లాడ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం మన్నేపల్లి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించడంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. బిజెపి ప్రభుత్వం నల్లధనం తెచ్చి పేదల బ్రతుకులు మారుస్తానని, జీరో ఎకౌంట్లు తీసుకోవాలని మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని మోసం చేసిందని విమర్శించారు. జీరో అకౌంట్ లో డబ్బులు ఎప్పుడు వేస్తారో బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో పేదరికం తగ్గిందని సిగ్గు లేకుండా అబద్దాలు చెబుతున్నారని అన్నారు. పేదరికం తగ్గాలంటే ప్రభుత్వం ఉపాధి అవకాశాలు, సొంత ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సహాయం చేయకపోగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తల్లాడ మండల కార్యదర్శి పులి కృష్ణయ్య, మండల కమిటీ సభ్యులు చల్లా నాగేశ్వరరావు, అను మోలు కృష్ణయ్య, మేడి కృష్ణయ్య, పెరసాని లలిత, ఎల్లంకి లక్ష్మీ కుమారి, పామర్తి సత్యం, కర్లకంటి శ్రీను, మన్నేపల్లి శ్రీనివాసరావు, సిఐటి యూ నాయకులు ఐనాల రామలింగేశ్వరరావు, మేడి బిక్షం, సత్తెనపల్లి నరేష్, రైతు సంఘం మండల నాయకులు నల్లమోతు మోహన్ రావు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి.

- సుప్రీం కోర్టులో ప్రజాస్వామికవాదులుగా గుర్తించబడ్డ సినియర్ జడ్జిలతో విచారణ చేయించాలి.
- ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలి.



**వేంసూరు: అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)**భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడి విధితమే.ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసింది. దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసింది. అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు.దాడికి పాల్పడ్డ వ్యక్తిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేసి ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి. అందు కోసం సుప్రీం కోర్టులో అనుభవం కలిగిన ప్రజస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డు జడ్జీలను దర్యాప్తు కోసం నియమించాలి. ఉన్నత న్యాయవ్యవస్థల్లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ ఆదేశాలతో వేంసూరు మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతూ మెమోరణం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ కోటమర్తి. బాలస్వామి, ఎంఎస్ పి మండల అధ్యక్షుడు కిన్నెర రత్న కుమార్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు కిన్నెర వెంకటరమణ, మరాటి రాములు, జిల్లా నాయకుడు కనకపూడి. రవి,మనుష ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయవంతమైన బీసీ సంఘాల బంద్



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాలు తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చారు బిసి సంఘాలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు తెలపడంతో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు బందులో పాల్గొని బీసీ సంఘాల వారికి మద్దతుగా నిలిచారు ఈ సందర్భంగా ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూబీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి సంఘీభావం వ్యక్తం చేస్తుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ ల విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు అని బీసీలకు 42% రేజర్వేషన్ల కోసం అన్ని విధాలుగా పోరాడుతాం. రాజకీయాలు ఎన్నికల వరకే, రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన ఆవశ్యకత ఉందనీ బీసీ సంఘాల బంద్ తో బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి యరమల పూర్ణచంద్ర రెడ్డి అనుమోలు కృష్ణారావు ముల్పూరి శ్రీనివాసరావు పసుపులేటి వెంకట్ నారాయణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు వివిధ హోదాలోని నాయకులు సిపిఎం గౌడ, యాదవ, సాకలి, పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సరసమైన ధరలలో క్రాకర్స్ షాపు ఏర్పాటు చేసిన హారిక దీపావళి ఫైర్ వర్క్స్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలో దీపావళి సందర్భంగా స్థానిక ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన దీపావళి దుకాణాల సముదాయాల్లో షాపు నెంబర్ 46 లో హారిక ఫైర్ వర్క్స్ పేరుతో నగర ప్రజలకు అత్యంత సరసమైన ధరలలో క్రాకర్స్ అందుబాటులో ఉంచారు ఈ సందర్భంగా నగర ప్రజలు షాపును సందర్శించి కుటుంబ సమేతంగా ఉపయోగించే అన్ని రకాల క్రాకర్స్ ను అతి తక్కువ రేట్లలో తీసుకొని వెళ్లొచ్చని షాపు నిర్వాహకులు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం బిల్లునుపార్లమెంట్లో పెట్టి ఆమోదించాలి

- ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు యరమల పూర్ణ చంద్రారెడ్డి డిమాండ్



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** బీసీ రిజర్వేషన్ల సాధనకు వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బీసీ ఐక్య కార్యచరణ కమిటీ బంద్ కు సంఘీభావంగా ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యరమల పూర్ణ చంద్రారెడ్డి మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల సాధనకు బీసీ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జీవోతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించడంతో స్థానిక సంస్థ ఎన్నికలు నిలిచిపోడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే ప్రధాన కారణమని ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు మరియు కేంద్ర మంత్రులు 42 శాతం బీసీ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి అమలు చేయాలని లేనిపక్షంలో ఆ పార్టీకి మంత్రులు ఎంపీలు నైతిక బాధ్యత వహిస్తూ వారి పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు

## ఆకర్షనీయంగా దీపావళి ప్రమిదలు



**పాలేరు ఆర్సీ అక్టోబరు 18 ప్రజా జ్యోతి** దివ్యకాంతుల దీపావళి పండుగ నుంచి కార్తీక మాసం వరకు ప్రతి ఒక్కరూ దీపాలు వెలిగించి తమ తమ ఇష్టదైవాలకు ఆరాధనలు జనం దృష్టి సారించారు. ప్రతి కుటుంబం ఈ మాసంలో ప్రమిదలలో జ్యోతులు వెలిగించాల్సిందే. అల్లా దీపాలు వెలిగించడమే దీపావళి పండుగ కళ. దీంతో ఈ సీజన్లో మట్టి ప్రమిదలు వ్యాపారం జోరుగా సాగుతోంది. ఏటా దాదాపు లక్ష లాది ప్రమిదలు జిల్లా ప్రజలు వినియోగి స్తారు. అందుచేత వ్యాపారాలు తమిళ నాడు, కేరళ, తదితర ప్రాంతాల నుంచి వీటిని కొనుగోలు చేసి ప్రజలకు విక్రయి స్తుంటున్నారు. ప్రస్తుతం మార్కెట్లో వివిధ రకాల ఆకర్షణీయమైన ప్రమిదులు దర్శన మిస్తున్నాయి. కొబ్బరికాయ. రంగు రంగుల డిజైన్లు. దేవుళ్ల బొమ్మల ఆకృతిలో విశే షంగా ఆకట్టుకుంటున్నాయి. వీటి ధర రూ.10 నుంచి రూ.200 పైగా పలుకుతున్నాయి. అయినా ప్రజలు వాటిని కొను గోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

## భీమవరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బందు



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాలు శనివారం తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చారు బిసి సంఘాలకు మద్దతుకు భీమవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంపూర్ణ మద్దతు తెలిపారు అదేవిధంగా సిపిఎం పార్టీ గ్రామ శాఖ నాయకులు ఈ బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యరమల పూర్ణచంద్రారెడ్డి అనుమోలు కృష్ణారావు సిపిఎం పార్టీ నాయకులు దీవెల వీరయ్య గొల్లపూడి పెద్ద కోటేశ్వరావు నల్లమోతు హనుమంతరావు, వైస్ సర్పంచ్ అనుమోలు కృష్ణారావు బీసీ నాయకులు పసుపులేటి వెంకటేశ్వరరావు , జానీ సాహెబ్ గారు, షేక్ మాబులు గారు, పీరం మల్లేశ్వరరావు గారు, షేక్ గఫూర్ గారు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు బీసీ బందులో భారీ ఎత్తున పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కారేపల్లి, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ నాయకులు ఎండి యాకూబ్ కుమారుడు రెహమాన్ వివాహ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, బానోతు దేవలనాయక్, బానోతు రామ్మూర్తి నాయక్, పెద్ద పోయిన ఉమా శంకర్, ఇమ్మడి తిరుపతిరావు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ నిధులతో మంగళ గూడెం స్మశాన వాటికలో చేతిపంపు ఏర్పాటు...



**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి:** ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం గ్రామంలో హిందూ స్మశాన వాటికలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి,ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన చేతిపంపును, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరెల్లి ప్రసాద్, కన్నేటి అనిల్, భోజర్ల వెంకటయ్య, ఉసికల కోటయ్య, కొప్పుల నాగేశ్వరరావు, శ్రీను, సత్యనారాయణ, వెంకన్న, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బంధు ప్రశాంతం



**కారేపల్లి, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలో శనివారం జరిగిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు అమలుకై కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నిర్వహించిన బందు ప్రశాంతంగా జరిగింది. ఏ లాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందు ప్రశాంతంగా నిర్వహించారు. కాంగ్రెస్, టిఆర్ఎస్, సిపిఎం. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్. సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ, తెలుగుదేశం అంబేద్కర్ యువజన సంఘం బిసి కుల సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో బందు నిర్వహించారు. మండల కేంద్రంలో సంపూర్ణంగా బంద్ నిర్వహించటం జరిగింది. బీసీలకు రాజకీయ, ఉద్యోగ, ఉపాధి చట్టసభలలో అన్ని రంగాలలో 42% రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా మండల కేంద్రంలో అఖిలపక్ష పార్టీల బీసీ సంఘాల నాయకత్వంలో ప్రదర్శన రాస్తారోకో నిర్వహించి సంపూర్ణంగా బందు నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ బిజెపి మోడీ మొండి వైఖరి ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకిస్తూ రిజర్వేషన్లు అమలయేంతవరకు రాజీలేని పోరాటాలు కొనసాగించాలని ఈ కార్యక్రమంలో వక్తలు పిలుపునిచ్చారు.